## పేదలకు ఇంటి స్థలాలివ్వాలి

కంది, సెప్టెంబర్ 18: పేదలకు ఇంటి స్థలాలివ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం కంది మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సభలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికలకు ముందు పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు కట్టించి ఇస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహులు, సుజాత, ఆనంద్, షబానా, సంజీవ్, రమేశ్, నాగరాజు, రాములు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ మృతికి ఎస్పీ సంతాపం

సంగారెడ్డి, సెప్టెంబర్ 18: పోలీసు కానిస్టేబుల్ రవీందర్ హైదరాబాద్‌లోని యశోద దవాఖానలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందడంతో ఎస్పీ చెన్నూరి రూపేశ్ సంతాపం ప్రకటించారు. బుధవారం పట్టణంలోని శివాజీనగర్‌లోని కానిస్టేబుల్ ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను ఓదార్చారు. పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోలీసు శాఖ నుంచి రూ.20 వేలు తక్షణసాయం అందించారు. పుల్కల్ ఎస్‌ఐ క్రాంతి, పోలీసు సంఘం అధ్యక్షుడు దుర్గారెడ్డి ఉన్నారు.

## చెరువులో పడి యువకుడి మృతి


పవన్‌కల్యాణ్ (ఫైల్)

అందోల్, సెప్టెంబర్ 18: చెరువులో పడి యువకుడు మృతి చెందిన ఘటన అందోల్‌లో బుధవారం జరిగింది. జోగిపేట ఎస్సై పాండు తెలిపిన వివరాలు.. అందోల్‌కు చెందిన చవిటి పవన్‌కల్యాణ్(25) బుధవారం పనిపై భయటకు వెళ్తున్నాని ఇంట్లో చెప్పి వెళ్లాడు. సాయంత్రం గూడెంలోని మారేటి కుంటలో శవమై తేలాడు. స్థానికులు కుటుంబ సభ్యులకు తెలపడంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని జోగిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి భార్య వసంత ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రహదారి పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

అమీన్‌పూర్, సెప్టెంబర్ 18: రూ.15 కోట్లతో అమీన్‌పూర్ నుంచి వాణీనగర్ వరకు రహదారి నిర్మాణ విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. బుధవారం పనులను పరిశీలించి పనులు పూర్తయితే రవాణా సౌకర్యం మెరుగవుతుందన్నారు.

## బీసీ హాస్టల్ తనిఖీ

కంగ్టి, సెప్టెంబర్ 18: స్థానిక బీసీ హాస్టల్‌ను జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి జగదీశ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందుతుందా, లేదా? అని విద్యార్థులను ప్రశ్నించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తున్నదని, వీటిని విద్యార్థులకు అందేలా చూడాలని వార్డెన్ పండరికి సూచించారు.

## అతిథి అధ్యాపకులకు ఆహ్వానం

సంగారెడ్డి కలెక్టరేట్, సెప్టెంబర్ 18: తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ బుధవారం ప్రకటనలో తెలిపారు. బీబీఏ విద్యార్థులకు బోధించేందుకు అర్హులైన అభ్యర్థులు ఈ నెల 20న సాయంత్రం 5లోగా కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే 21న ఉదయం 10.30 గంటల నుంచి ఇంటర్వ్యూ ఉంటుందని పేర్కొన్నారు.

## బాలుడి మృతదేహానికి నేడు పోస్టుమార్టం

హత్నూర, సెప్టెంబర్ 18: మండలంలోని కొన్యాల గ్రామంలో ఇటీవల మృతి చెందిన 45 రోజుల బాలుడి మృతదేహానికి గురువారం పోస్టుమార్టం నిర్వహించనున్నట్లు హత్నూర ఆర్ఐ శ్రీనివాస్ తెలిపారు. గ్రామానికి చెందిన ప్రభులింగం, అనురాధ దంపతుల చిన్న కుమారుడు ధశ్విక్(45రోజులు) ఈనెల 5న తీవ్ర అస్వస్థతకు గురికావడంతో చికిత్స కోసం సంగారెడ్డిలోని ఓ ప్రైవేటు దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడ పరిస్థితి విషమించడంతో 8న నిలోఫర్ దవాఖానకు తరలించగా అప్పటికే బాలుడు మృతిచెందాడు. వైద్యం పేరుతో రూ.1 లక్షకు పైనే వసూలుచేసి తన బిడ్డ మృతికి ప్రైవేటు దవాఖాన వైద్యులు కారణమని ఆరోపిస్తూ తల్లిదండ్రులు జిల్లా వైద్యాధికారితోపాటు సంగారెడ్డి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జిల్లా వైద్యాధికారులు వివరాలు సేకరించారు. బాలుడు డెంగ్యూతో మృతిచెందాడా, లేక మరేదైనా వ్యాధితో మృతిచెందాడా? తెలుసుకునేందుకు పూడ్చిపెట్టిన మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించనున్నట్లు ఆర్ఐ శ్రీనివాస్ తెలిపారు.

# స్థానిక ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

**అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

సంగారెడ్డి కలెక్టరేట్, సెప్టెంబర్ 18: జిల్లాలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్టు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో రెవెన్యూ డివిజన్ అధికారులు, పంచాయతీ అధికారులు, ఎంపీడీవోలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో నాలుగు రెవెన్యూ డివిజన్ పరిధిలో మొత్తం 646 గ్రామ పంచాయతీల్లో 5,720 వార్డులు, 8,36,370 మంది ఓటర్లు ఉన్నారన్నారు. సమావేశంలో డీపీవో సాయిబాబా, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**నేడు రాజకీయ పార్టీల నేతలతో సమావేశం**

న్యాల్‌కల్, సెప్టెంబర్ 18: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఓటరు జాబితాలో అభ్యంతరాపై గురువారం మండల రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహిస్తున్నట్టు మండల అభివృద్ధి అధికారి రాజశేఖర్ తెలిపారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్ ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 11.30 గంటలకు నిర్వహించే సమావేశానికి మండలంలోని రాజకీయ పార్టీల నాయకులు విధిగా హాజరుకావాలని కోరారు.

**పకడ్బందీగా ఓటరు లిస్ట్**

కోహీర్, సెప్టెంబర్ 18: పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఓటరు లిస్టులను సక్రమంగా తయారు చేయాలని తహసీల్దార్ బాలశంకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కోహీర్లోని తహసీల్ కార్యాలయంలో బీఎల్వోలు, ఆయా పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక కుటుంబంలోని ఓటర్ల పేర్లన్నీ వరుసక్రమంలో, ఒకే వార్డులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బీఎల్వోలు, పార్టీల నేతలు కలిసి లిస్టులను సరి చేయాలన్నారు. కార్యక్రమంలో శైలజ, గిరిజ, విజయలక్ష్మి, వనజ, నింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బస్టాప్‌నకు అడ్డంగా పెట్టిన ఎమ్మెల్యే కటౌట్ తొలగింపు

జిన్నారం, సెప్టెంబర్ 18: ఊట్ల గ్రామ శివారులోని గడ్డ రైస్‌మిల్ వద్ద బస్టాప్‌కు అడ్డంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం కటౌట్ ఏర్పాటు చేశారు. దీనిపై 'నమస్తే తెలంగాణ'లో 'బస్టాప్‌కు అడ్డంగా ఎమ్మెల్యే కటౌట్' శీర్షికతో బుధవారం ప్రచురితమైన కథనానికి అధికారులు, పార్టీ నాయకులు స్పందించారు. కటౌట్‌ను ఏర్పాటు చేసిన పార్టీ నాయకులే ఉదయం బస్టాప్ వద్ద నుంచి తొలిగించారు. బస్టాప్‌కు కటౌట్ అడ్డుగా ఉండడంతో ప్రయాణికులకు బస్సులు, ఆటోలు కనిపించని పరిస్థితిని ఏర్పడింది. అడ్డుగా ఉన్న కటౌట్‌ను తొలిగించడంతో ప్రయాణికులు 'నమస్తే తెలంగాణ'కు ధన్యవాదాలు తెలిపారు.

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్



గడ్డ రైస్‌మిల్ వద్ద కటౌట్‌ను తొలిగించిన తర్వాత బస్టాప్


బుధవారం ఉదయం నిమజ్జనానికి తరలివస్తున్న గణనాథులు


కల్హేర్: నిమజ్జనానికి తరలి వస్తున్న గణనాథులు

# భక్తి శ్రద్ధలతో గణేశ్ శోభాయాత్ర

**వాడవాడలా వెలిసిన గణనాథులు తొమ్మిరోజుల పాటు పూజలందుకొని ఒక్కొక్కటిగా గంగమ్మ చెంతకు చేరాయి. మంగళ వారం ప్రారంభమైన నిమజ్జనాలు బుధవారం ఉదయం వరకు కొనసాగాయి. పలు చోట్ల ఇంకా పూజలు నిర్వహిస్తున్నారు. లడ్డూల వేలం సందడిగా కొనసాగింది. నిమజ్జనాలు పూర్తయిన చోట చెరువులు, కుంటల్లో వ్యర్థాలను తొలిగించే పనిలో సిబ్బంది, కార్మికులు నిమజ్ఞమయ్యారు.**

**- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, సెప్టెంబర్ 18**


రాయికోడ్: వేలంపాటలో లడ్డూ దక్కించుక్కు భక్తులు


మునిపల్లి: బుసారెడ్డిపల్లిలో శోభాయాత్ర


మనూరు: గణేశుడి లడ్డూతో అశోక్, భక్తులు


కంగ్టిలో..


కోహీర్: రూ.3.12లక్షలకు లడ్డూ దక్కించుకొన్న ప్రీతిశివచైతన్య గుప్తా


బొల్లారం: మాధవానికుంటలో వ్యర్థాలను తొలిగిస్తున్న పారిశుధ్య సిబ్బంది


అమీన్‌పూర్: పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం


ఝరాసంగం: ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్వాడీ టీచర్లు

సదాశివపేట, సెప్టెంబర్ 18: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి లలితకుమారి అన్నారు. బుధవారం పట్టణంలోని కోహీర్ బేస్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. కిశోర బాలికలు మంచి ఆహారాన్ని తీసుకోవాలన్నారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని, సకాలంలో అంగన్‌వాడీ సెంటర్లకు హాజరై ఏఎన్ఎంలు, ఆశ వర్కర్ల సూచనలు పాటించాలని సూచించారు. బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీడీపీవో చంద్రకళ, సెక్టార్ సూపర్‌వైజర్ మణమ్మ, పోషణ అభియాన్ డీసీ సౌమ్య, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి**

ఝరాసంగం, సెప్టెంబర్ 18: గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని జహీరాబాద్ ప్రాజెక్టు సీడీపీవో అంజమ్మ సూచించారు. బుధవారం మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామంలోని 3వ సెంటర్ ఎదుట పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీడీపీవో మాట్లాడుతూ.. మూడు నుంచి ఆరేండ్ల లోపు చిన్నారులకు పోషకాహారం ఇవ్వాలని, తల్లులు పల్లెల్లో దొరికే ఆకుకూరలు, చిరుధాన్యాలను తినాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఒక పూట భోజనం, గుడ్డు, 200మి.లీ పాలు, ఒక ఐరన్ మాత్రను వేసుకొని వెళ్లాలన్నారు. 6 నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన, గర్భిణులకు సీమంతాలు చేశారు. కార్యక్రమంలో పోషణ అభియాన్ బీసీ పవర్‌కుమార్, సూపర్‌వైజర్ అనితకుమారి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# క్రషర్ ఏర్పాటును నిలిపివేయాలి

జిన్నారం, సెప్టెంబర్ 18: మండలంలోని సోలక్‌పల్లి రెవెన్యూ రాళ్లకత్వ గ్రామ శివారులోని అసైన్డ్ భూమిలో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటవుతున్న క్రషర్, క్వారీ పనులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెంటనే నిలిపివేయించాలని రాళ్లకత్వ గ్రామస్తులు కోరారు. ఈ మేరకు బుధవారం గ్రామస్తులు ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చారు.


ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న రాళ్లకత్వ గ్రామస్తులు

## అక్టోబర్ 3వ తేదీ నుంచి 'ఓపెన్' పరీక్షలు

సంగారెడ్డి కలెక్టరేట్, సెప్టెంబర్ 18: ఓపెన్ స్కూల్ సప్లిమెంటరీ థియరీ పరీక్షలు అక్టోబర్ 3 నుంచి 9వ తేదీ వరకు, అదే నెల 16 నుంచి 23 వరకు ప్రాక్టికల్స్ నిర్వహించనున్నట్టు జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు ఉంటాయన్నారు. గతంలో అడ్మిషన్ పొంది పరీక్షలకు హాజరు కానివారు, పరీక్షలకు హాజరై ఫెయిల్ అయిన వారు పరీక్ష రాసేందుకు అర్హులని స్పష్టం చేశారు. పూర్తి వివరాలకు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్(80084 03635)ను సంప్రదించాలన్నారు.

## 23 నుంచి క్రీడా పోటీలు

సంగారెడ్డి కలెక్టరేట్, సెప్టెంబర్ 18: జిల్లా విద్యాశాఖ అధికారి, 68వ క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 23 నుంచి 28 వరకు జిల్లా స్థాయి క్రీడా పోటీలను పటాన్‌చెరులో నిర్వహించనున్నట్టు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి సీహెచ్ అమూల్యమ్మ తెలిపారు. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సహకారంతో పటాన్‌చెరులోని మైత్రి మైదానంలో అండర్ 14, 17 విభాగాల్లో బాల, బాలికలకు క్రీడాపోటీలు ఉంటాయన్నారు. 23న బాలుర కబడ్డీ, 24న బాలికల కబడ్డీ, 25న బాలుర వాలీబాల్, 26న బాలికల వాలీబాల్, 27న బాలికల ఖోఖో, 28న బాలుర ఖోఖో పోటీలు ఉంటాయని వివరించారు. ఈ పోటీల్లో జిల్లాలోని అన్ని మండలాల నుంచి పాల్గొనానికి కోరారు.


గుమ్మడిదలలో లఘు చిత్రాన్ని చిత్రీకరిస్తున్న సెర్ప్ బృందం

# స్వయం సహాయక సంఘాలపై లఘుచిత్రం

గుమ్మడిదల, సెప్టెంబర్ 18: స్వయం సహాయక సంఘాల అభ్యున్నతిపై సెర్ప్ ఆధ్వర్యంలో లఘుచిత్రం రూపొందించారు. బుధవారం మండల కేంద్రంలో సెర్ప్ ప్రాజెక్ట్ మేనేజర్ అనురాధ, మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి, జిల్లా ఏపీఎం, ఐబీ, ఏపీఎం శివకుమార్ ఆధ్వర్యంలో లఘు చిత్రాన్ని చిత్రీకరించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమావేశమయ్యారు. మండలంలో సెర్ప్ కార్యక్రమాల అమలు, స్వయం సహాయక సంఘాల నిర్వాహణ, సంఘం నిర్వహిస్తున్న రికార్డులు, సభ్యులు తీసుకున్న రుణాలతో అభివృద్ధి కార్యక్రమాలు, వాటి ద్వారా కుటుంబాల్లో వచ్చిన మార్పుల వివరాలను తెలుసుకోవడానికి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, సెర్ప్ నుంచి వచ్చిన బృందం లఘు చిత్రాన్ని రూపొందించిందని ఐకేపీ ఏపీఎం శివకుమార్ తెలిపారు. కార్యక్రమంలో సీసీలు వరలక్ష్మి, సుజాత, కృష్ణ, మెహర్, అలివేలు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ మృతికి శ్రద్ధాంజలి

కోహీర్, సెప్టెంబర్ 18: జహీరాబాద్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన మాజీ కౌన్సిలర్ కృష్ణవేణి మృతికి బుధవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు బండి మోహన్, వెంకట్, నర్సింహారెడ్డి, జుబేర్ ఉన్నారు.


బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

# న్యాయ వ్యవస్థపై నమ్మకం పెరిగింది


న్యాయవాది దంపతులను సన్మానిస్తున్న బ్రాహ్మణ సంఘం మహిళలు

సంగారెడ్డి, సెప్టెంబర్ 18: భారత న్యాయ సంహితపై, న్యాయస్థానాలపై ప్రజలకు నమ్మకం పెరిగేలా హత్యాచార నిందితుడికి మరణశిక్ష పడేలా వాధించిన న్యాయవాది అనంతరావు కులకర్ణి ప్రజల పక్షాన నిలిచారని బ్రహ్మణ మహిళా సంఘం అధ్యక్షురాలు ఉమాచంద్రకాంత్ కొనియాడారు. మంగళవారం రాత్రి న్యాయవాది అనంతరావు కులకర్ణి నివాసానికి వెళ్లి న్యాయవాది దంపతులకు శాలువా కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక వేధింపుల కేసుల్లో ఇలాంటి తీర్పులు వస్తే మహిళలకు ఎంతో న్యాయం జరుగుతుందన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సమాజం గర్వపడేలా వాధించిన న్యాయవాది కులకర్ణికి ప్రజలు రుణపడి ఉంటారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షురాలు శ్రీవిద్య, జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి విశాల, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రేణుక, సభ్యులు చందన, వసంత, హరిత, కవిత, దీప, రేణుక, సంగీత తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఘాట్ పనులను పూర్తి చేయాలి


కుడికుంట వద్ద బతుకమ్మ ఘాట్‌ను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ రోజాబాల్‌రెడ్డి

బొల్లారం, సెప్టెంబర్ 18: వచ్చే బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకొని బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని బొల్లారం మున్సిపల్ చైర్‌పర్సన్ కోలన్ రోజాబాల్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మూడో వార్డు పాత బొల్లారం సమీపంలోని కుడికుంట చెరువు బతుకమ్మ ఘాట్‌ను కమిషనర్ మంగతాయారుతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సాయికిరణ్ రెడ్డి, ఏఈ కిష్టయ్య, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**వార్డుల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యం**

ప్రజల అవసరాలకు అనుగుణంగా వార్డుల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్ రోజాబాల్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఏడో వార్డు వైఎస్సార్ కాలనీలోని చిత్తారమ్మ ఆలయం నుంచి నూతనంగా నిర్మించనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులకు కమిషనర్ మంగతాయారుతో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సతీశ్, ఏఈ కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 35 వేల మందికి సబ్సిడీ గ్యాస్


సబ్సిడీ ప్రొసిడింగ్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, కార్పొరేటర్లు

పటాన్‌చెరు, సెప్టెంబర్ 18: నియోజకవర్గంలో 35వేల మందికి సబ్సిడీ గ్యాస్ సిలిండర్ వస్తున్నదని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఎంపీపీ కార్యాలయంలో కార్పొరేటర్లు మెట్టు కుమార్‌యాదవ్, సింధు ఆదర్శ్‌రెడ్డి, పుష్పనగేశ్‌తో కలసి మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరు గ్యారంటీల్లో భాగంగా అర్హులకు రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి దేవూజ, తహసీల్దార్ రంగారావు, జీహెచ్ఎంసీ కమిషనర్ సురేశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్మికులు

మునిపల్లి, సెప్టెంబర్ 18: పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం మునిపల్లి మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల వేతన బకాయి, ప్రమాద బీమా, ఐడీ కార్డులు అందజేయాలని డిమాం డ్ చేశారు. ఈ నెల 28న హెల్త్ క్యాంపు నిర్వహించి సబ్బులు, సరుకులు, నూనెలు, చెప్పు లు, సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఏడీఏ


ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను కలిసిన ఏడీఏ వెంకట్‌లక్ష్మి

సంగారెడ్డి, సెప్టెంబర్ 18: సంగారెడ్డి నియోజకవర్గ వ్యవసాయ అధికారిగా బదిలీపై వచ్చిన వెంకట్‌లక్ష్మి స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలంలో ఎమ్మెల్యేను కలిసి పూలమొక్క అందజేశారు. రైతులకు అందుబాటులో ఉండాలని, రైతులు ఫోన్ చేసిన వెంటనే స్పందించి వివరాలు అడిగితే పరిష్కరించాలని ఏడీఏకు సూచించారు. క్లస్టర్ వ్యవసాయ అధికారులు అన్నదాతలకు సకాలంలో పంటల సాగుపై సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, ఏఈఓలు ఉన్నారు.

## వైద్య శిబిరానికి స్పందన

కొండాపూర్, సెప్టెంబర్ 18: మండల పరిధిలోని మల్కాపూర్, మల్లెపల్లి గ్రామాల్లో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, ఎంపీడీవో శ్రీనివాస్, సూపరింటెండెంట్ రత్నవని, ఏఎన్ఎంలు, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, మన్మోహన్ పాల్గొన్నారు.

## సద్వినియోగం చేసుకోవాలి

కోహీర్, సెప్టెంబర్ 18: జహీరాబాద్ పట్టణంలోని ఎస్-3 దవాఖాన ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు జోసెఫ్ స్టాలిన్ కోరారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు నిర్వహించే శిబిరంలో అంకాలజీ క్యాన్సర్ సేవలు, లాప్రోస్కోపిక్, పరీక్షలు, మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ పరీక్షలు, యూరాలజీ, ఫ్రాలజీ, ఫిజియో థెరపీ, ఎముకల వ్యాధులకు పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తామన్నారు. బీదర్‌కు చెందిన వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆర్థికసాయం అందజేత

గుమ్మడిదల, సెప్టెంబర్ 18: లివర్, కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బాలుడికి బీఆర్ఎస్ జిల్లా యువ నాయకుడు, సీజీఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి ఆర్థికసాయం అందించారు. మండల కేంద్రానికి చెందిన కుమ్మరి గోపాల్ కుమారుడు లీవర్, కిడ్నీ వ్యాధితో కొంపల్లిలోని అంకురా దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. బాలుడి తండ్రి గోపాల్‌కు రూ.25 వేలు ఆర్థికసాయం అందించారు. మాజీ జడ్పీటీసీ కుమార్‌గౌడ్ రూ.5 వేలు అందజేశారు. వర్తక సంఘం అధ్యక్షుడు ఆకుల సత్యానారాయణ రూ.4 వేలు, వర్తక సంఘం సభ్యుడు రమేశ్, జైపాల్‌రెడ్డి రూ.2 వేలన్నర వేల చొప్పున అందజేశారు.

## పంటల పరిశీలన

ఝరాసంగం, సెప్టెంబర్ 18: భారీ వర్షాలకు దెబ్బతిన్న పత్తి, కంది పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జహీరాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకుడు భిక్షపతి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలతో కలిసి బుధవారం మండల పరిధిలోని కుప్పానగర్, మాచునూర్ గ్రామాల్లో పర్యటించారు. రైతులకు పలు సూచనలు చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వరప్రసాద్, రమేశ్, ఏవో వెంకటేశం, ఏఈవోలు సంపత్‌కుమార్, చరణ్, రైతులు వీరన్న, శివకుమార్, యేసప్ప పాల్గొన్నారు.

**సస్యరక్షణ చర్యలు చేపట్టాలి**

హత్నూర, సెప్టెంబర్ 18: పత్తి సాగులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం రైతులకు అవగాహన కల్పించారు. హత్నూర మండలం కాసాల రైతువేదికలో సమగ్ర సస్య రక్షణ కేంద్రం ఆధ్వర్యంలో రైతులు, ఎరువుల దుకాణ డీలర్లతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా సస్యరక్షణ అధికారి సునీత మాట్లాడుతూ పత్తి సాగులో విచ్చలవిడిగా క్రిమిసంహారక మందులు, ఎరువులు వాడొద్దని సూచించారు. కార్యక్రమంలో డీఏవో శివకుమార్, డాట్ సెంటర్ కోఆర్డినేటర్ రాహుల్‌విశ్వకర్మ, ఏవో శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

